మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 28 డిసెంబరు 2023 పేజీలు 8

## రేపు ఉదయం 10 గంటలలోగా ఎన్నికల్లో అభ్యర్థులు చేసిన ఖర్చుల వివరాలు ఇవ్వాలి

**మహబూబ్నగర్, మేజర్ న్యూస్ :** శాసనసభ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు ఈనెల 29 ఉదయం 10 గంటల లోగా ఎన్నికల సందర్భంగా వారు చేసిన ఖర్చుల వివరాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలని శాసనసభ ఎన్నికల ఖర్చుల నిర్వహణ కమిటీ నోడల్ అధికారి ,డిసిఓ సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఖర్చుల వివరాలు, అకౌంట్లు సమర్పించని అభ్యర్థులు 6 సంవత్సరాల వరకు ఎలాంటి ఎన్నికలలో పోటీ చేసేందుకు అనర్హులుగా ప్రకటించబడతారని, అందువల్ల జిల్లాలోని మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాలలో శాసనసభ ఎన్నికలలో పోటీ చేసిన అన్ని పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు తప్పనిసరిగా వారి ఖర్చుల వివరాలను సమర్పించాలని కోరారు. ఈ నెల 29 న జిల్లా ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఖర్చుల వివరాలను తుది నిర్ధారణ చేసి ఎన్నికల సంఘానికి సమర్పిస్తారని ఆయన వెల్లడించారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై మంత్రుల సమీక్ష

**- ప్రజల వద్దకే పాలన : జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహా**
**- అధికారులు తీరు మార్చుకోండి : మంత్రి జూపల్లి**










**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 గ్యారెంటీలను అమలు చేస్తామని ఇచ్చిన హామి మేరకు కాంగ్రెస్ పాలకులు ఆ దిశగా చర్యలకు పూనుకున్నారు. రాష్ట్రంలో సియం రేవంత్ రెడ్డి న్యాయకత్వంలోని ఇద్దరు కేబినేట్ మంత్రులు బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 6 గ్యారెంటీల స్కీం పై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ సముదాయ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులతో ప్రజా పాలన, 6 గ్యారెంటీల అమలుపై జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ఎక్సైజ్ పర్యటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావులు సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించబోయే ప్రజా పాలన పై ప్రత్యేక శ్రద్ధ వహించారని కోరారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేసేందుకు అధికార యంత్రాంగం అంతా సమాయాత్తం కావాలని పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వం ఈమేరకు ప్రణాళికలు రూపొందించిందని వాటిని ప్రజలకు అర్థమైయ్యేల వివరించేందుకు దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ఈ నెల 28 నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన ఉంటుందని అన్నారు. అధికారులు ప్రజల వద్దకు వెళ్ళి వాటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తులు తీసుకోవాలని దిశ నిర్దేశం చేశారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందినప్పుడే స్వార్ధకథ చేరుతుందన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని కొంతమంది అధికారులు తమ పనితీరును మార్చుకోవాలని ఎలాంటి లోటుపాట్లు లేకుండా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. తెలంగాణ ప్రజలు తమపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకోచ్చారని విషయాన్ని మరువరాదు అన్నారు. బడుగు, బలహీణ వర్గాల అభ్యున్నతికోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి ధరఖాస్తు తీసుకోవాలని సూచించారు. మీడియా, సోషల్‌మీడియా,

మిగతా 2లో

## ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తా

**- దామరగిద్ద సన్మాన సభలో పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి**



**నారాయణపేట మేజర్‌న్యూస్:** ప్రజలకు సంక్షేమ పాలన అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి అన్నారు బుధవారం సాయంత్రం మండలంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభాకు ముఖ్య అతిథిగా గా ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు పూలమాల, శాలువతో సన్మానించారు. ఈ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓట్లేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా, 6 గ్యారంటీలను ప్రతి ఒక్కరు లబ్ధి పొందే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి పేద ప్రజలకు అందే విధంగా చూడవలసిన బాధ్యత ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి మండల యువనాయకులు లక్ష్మణ్ మాజీ సర్పంచ్ శరణ్ నాయక్ శ్రీనివాసు తులసిరాం, ఖాజా, వెంకట్రామిరెడ్డి వత్తుగుండ్ల గ్రామ యువ నాయకులు విజయ్ కుమార్ గౌడ్ వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎదురుచూసే రోజులకు..

# నూకలు చెల్లాయి

**కల్యాణ లక్ష్మి చెక్కు లను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రభుత్వ పథకాల అమలు కోసం, వాటి నుంచి లబ్ధి పొందేందుకు ఎదురుచూసే రోజులకు నూకలు చెల్లాయని ఇకపై ప్రజల సమక్షంలోనే పథకాల అమలు చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి చెప్పారు. బుధవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అడ్డాకుల మండలం బలీద్ ప ల్లి, కన్మనూర్, చిన్నమునుగల్ చే డ్ గ్రామాలతో పాటు ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన పలువురు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఆయన అడ్డాకుల మండలం తహసిల్దార్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ చేశారు. ఈసందర్భంగా గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలంటే ప్రజాప్రతిని ధుల ఇల్ల చుట్టూ, అధికారుల చుట్టూ నిరంతరాయంగా తిరిగేవారని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో అలాంటి రోజులకు నూకలు చెల్లాయని ప్రజా సమక్షంలోనే ప్రభుత్వ పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.. ఈనెల 28 నుంచి ప్రతి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని, గ్రామాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ



మిగతా 2లో

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై మంత్రుల సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

సినిమా థియేటర్లలో ప్రదర్శన, చాటింపు ద్వారా ఈ కార్యక్రమంపై అవగాహణ కల్పించాలని మంత్రి జూపల్లి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపి రాములు, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధు సుధన్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనురూధ్‌రెడ్డి, అచ్చంపేట్ ఎమ్మెల్యే డా॥ వంశీకృష్ణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే డా॥ చిట్టెం ఫర్నికారెడ్డి, అలాంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎంఎల్‌సి కె. దామోదర్‌రెడ్డి, పేట జడ్‌పి చైర్మన్ వనజమ్మ, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గద్వాల జడ్‌పి చైర్మన్ సరిత, జడ్‌పి చైర్మన్ స్వర్ణసుధాకర్, వనపర్తి జడ్‌పి చైర్మన్ లోక్‌నాత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రవి నాయక్, తేజస్ నందలాల్ పవర్, నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.

## నూకలు చెల్లాయి

(మొదటి పేజీ తరువాయి)

సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజా పాలన కార్యక్రమం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల తాసిల్దార్ ఘన్సీరామ్, ముసపెట్ మండల తాసిల్దార్ తోపాటు కన్మనూర్, బలీద్ పల్లి, చిన్నమునల్ చెడ్, మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలకు ఆటోలకు 80 శాతం రాయితీ : అల్లంపూర్ ఎస్సై రమేష్



**అలంపూర్ మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనాలకు ఆటోలకు రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం రాయితీ కల్పించిందని అలంపూర్ ఎస్సై రమేష్ అన్నారు. బుధవారం రోజు ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ ద్విచక్ర వాహనాలకు ఆటోలకు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం రాయితీ ప్రకటించిందని అన్నారు. ఆటోలకు ద్విచక్ర వాహనాలకు రుణభారం చాలా తగ్గించడం జరిగిందని వెంటనే వాహనదారులు తమ తమ వాహనాలకు పెండింగ్లో ఉన్న డబ్బులను వెంటనే చలానా ద్వారా చెల్లించుకోవాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న వాహనదారులు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే రాయితీ ద్వారా తమ పెండింగ్ బిల్లులను రాయితీ ద్వారా చెల్లించాలని ఎస్సై రమేష్ తెలిపారు. వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఇది ఒక మంచి శుభ అవకాశమని వెంటనే అధికారులకు సహకరించి తమ పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం రాయితీ ఇవ్వడం వల్ల వాహనదారులకు మంచి అవకాశం గా ఉపయోగించుకోవాలని వాహనదారులకు తెలిపారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో నాణ్యతను పాటించాలి : డీఈఓ రవీందర్



మహబూబ్ నగర్ విద్యా విభాగం మేజర్ న్యూస్ : జిల్లాలోని అన్ని కేజీబీవీ ల ప్రత్యేక అధికారులకు సమీక్ష సమావేశం జిల్లా విద్యాశాఖ అధికారి బుధవారం కేజీబీవీ భూత్పూర్ లొ నిర్వహించినారు. కేజీబీవీ లలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాల పైన సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ మరియు ఎంసెట్ పరీక్షలలో కేజీబీవీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించగలరని తెలియజేసారు. సరఫరా చేయబడిన అభ్యాస దీపికలను విద్యార్థుల చేత ప్రాక్టీస్ చేయిస్తే ఖచ్చితంగా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని డిఈఓ తెలిపారు .నాణ్యమైన భోజనము విద్యార్థులకు అందేలా ప్రత్యేక అధికారులు చొరవ చూపాలని తెలిపిపారు. కార్యక్రమంలో సీఎంఓ బాలు యాదవ్, ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్ ,శ్రీ పాద్ పాల్గొన్నారు

# బీసీ ఐక్యత కోసం ప్రతి ఒక్కరు సంఘటితం కావాలి

### - ఎమ్మెల్యే సన్మానానికై బీసీ ఐక్యవేదిక కమిటీ ఎన్నిక





**లింగాల, మేజర్ న్యూస్:** ఐక్యతతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమని, సమస్యలను పరిష్కారం కోసం బిసి లంతా సంఘటితం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బీసీ ఐక్యవేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కొండమోని సత్యం ముదిరాజ్ అన్నారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు కలిసి సన్మాన కార్యక్రమం ఏర్పాటుకు కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలంతా ఏకం కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బీసీల ఐక్యత కోసం ఒక అడుగు ముందుకేసామని, బీసీల అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని అన్నారు. దేశంలో చట్ట ప్రకారంగా ఉద్యోగాల్లో గాని చట్టసభల్లో గాని బడ్జెట్లో గాని ఎక్కడ మనకు జనాభా ప్రతిపాదికన ఎలాంటి కేటాయింపులు లేవని అన్నారు. రాజ్యాధికారంతో సహా అన్ని రంగాలలో ఉన్న ఓసీల జనాభా 10% కాగా ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు తీసుకుంటున్నారని విమర్శించారు. ఎవరి జనాభా ఎంత ఉంటే అంత వాటా ఉండాలని ఈ దేశంలో మొదటిసారి రిజర్వేషన్లు ఇచ్చిన బీసీ బిడ్డ ఛత్రపతి సాహు మహారాజ్ వారసులం, అందరికీ విద్యనందించిన జ్యోతిరావు పూలే దంపతులమైన బిడ్డలమైన మనం అన్ని రంగాలలో వెనుక పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల సంస్కృతి, ఆత్మగౌరవం పడుకోని మన బిడ్డల భవిష్యత్తు కోసం అందరూ కలిసి రావాలని కోరారు. మన అస్తిత్వం, బీసీల ఉనికి కాపాడుకోవడం ద్వారానే బీసీల రాజ్యాధికారం సాధించుకొని మన హక్కులను మన సాధించుకుంటామని పిలుపునిచ్చారు. బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సన్మాన కార్యక్రమాన్ని లింగాలలో ఏర్పాటుచేసి బీసీల సమస్యలను వివరించనున్నట్లు తెలిపారు. ఆహ్వాన కమిటీ అధ్యక్షులు రాజాలు యాదవ్, ఉపాధ్యక్షులు మురళీ చారి, ప్రధాన కార్యదర్శి కొండమోని సత్యం, రాజేష్, నవీన్, అల్లే బాలస్వామి, జాజల లక్ష్మయ్య, గోపు జానకిరాములు, వెంకటయ్య గవ్రయ్య , బాలరాజు, గడ్డిపోగుల ఎల్లయ్య, మంద్రేకారి సురేందర్, మన్నెం, నాయకపు వీరస్వామి తదితరులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలపై ఉన్న పెనాల్టీలను జనవరి 10 వరకు చెల్లించుకోవాలి

### - జిల్లా అడిషనల్ ఎస్పీ సి.హెచ్. రామేశ్వర్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ రాయితీ ప్రకటించడం జరిగిందని. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజ లు తేదీ: 10-01-2024 లోపు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ SP Ch. రామేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీపీ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులు రాష్ట్ర ప్రభుత్వం భారీరాయితీ ప్రకటించడం జరిగింది ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ చాలన్ డబ్బులు పెండింగ్ ఉన్న వాహనదారులు ఆన్ లైన్ ద్వారానే పెండింగ్ చలాన్ డబ్బులు చెల్లించాలని. ఈ చాలన్ సిస్టమ్ ద్వారా అన్ని పెండింగ్ చలన్ లు చెల్లించవచ్చని ఆన్లైన్ అనగా ఫోన్ పే & పేటీఎం & గూగుల్ పే వంటి సేవలు ఉపయోగించుకోవచ్చు.లేదా మీ సేవ ఈ సేవ లో చెలించవచ్చు. తేదీ: 10-01-2024 వరకు ట్రాఫిక్ చాలన్ లకు.రాయితీ వర్తిస్తుందని ద్విచక్ర వాహనలకు 80% శాతం రాయితీ, ఆర్టీసీ బస్సులు ఆటోలకు, తోపుడు బండ్లపై 90% శాతం రాయితీ నాలుగు చక్రాల వాహనాలకు, లారీలకు, భారీ వాహనాలకు 60% శాతం రాయితీ చెల్లింపులు అన్ని ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాలి. https://echallan.tspolice.gov.in/publicview/ తెలంగాణ ఈ చాలన్ వెబ్ సైట్ లో పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులు 2023 డిసెంబర్ 26 నుంచి 2024 జనవరి 10వ తేదీ వరకు డిస్కౌంట్ చలానాల చెల్లింపునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, వాహనాలపై ఎలాంటి జరిమానా లేకుండా చూసుకోవాలని అన్నారు.

# నేటి నుండి ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

### - అవగాహన సమావేశంలో ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి





**నర్వ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి గ్రామాలలో జరగనున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని కొనసాగించాలని మండల ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం నర్వ మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జరిగిన సమావేశంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రజా పాలన దరఖాస్తుల ను ఏ విధంగా రాసి ఇవ్వాలని అంశంపై అధికారులకు ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రజలు ఎలాంటి దరఖాస్తులు ఇచ్చిన వాళ్లను బాధ పెట్టకుండా తీసుకోవాలని అన్నారు. నేటి నుండి జనవరి 6 తారీకు వరకు మండలంలోని ఆయా గ్రామాలలో అధికారులతో ఏర్పడిన నాలుగు టీంల ద్వార గ్రామంలో గ్రామపంచాయతీల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం అమలుపరిచిన 6 గ్యారంటీల ప్రజా పాలన సంబంధించిన దరఖాస్తు ఫారంలో అవసరమైన వాటిని దరఖాస్తుదారులు ఎంచుకొని పూరించవలసి ఉంటుంది అని తెలిపారు. సంబంధిత గ్రామాల వాలంటీర్ల ద్వారా దరఖాస్తులను నమోదు చేయించి అధికారులకు ఇచ్చి రసీదు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయరాములు శెట్టి, వైసీపీ వీణావతి, ఎంపీడీవో సుదర్శన్, ఎమ్మార్వో మల్లారెడ్డి, ఆర్ ఐ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 1నుండి పిఎసిఎస్‌లో రైతులు సభ్యత్వం నమోదు చేసుకోండి

## - పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి, ఊరుకొండ మండలంలో భూమి కలిగిన రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం కార్యాలయంలో సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిఎసి ఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిఎసిఎస్‌లో సభ్యత్వం కావాల్సిన రైతులు పట్టాదా రు పాసుబుక్కు, ఆధార్ కార్డు జిరాక్స్, మూడు పాస్ ఫొటోస్, 3వందల యాభై రూపాయల సభ్యత్వ రుసుము, అకౌంట్ ఓపెన్‌కు 5వందల రూపాయలు, సంబంధిత పత్రాలు తీసుకొని నాగర్ కర్నూల్ రోడ్‌లో గల బీసీ హాస్టల్ పక్కల ఉన్న పిఎసిఎస్ కార్యాలయానికి రావాలని జనార్దన్ రెడ్డి రైతులకు సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆరు గ్యారంటీలకు అందరూ దరఖాస్తు చేసుకోండి

## - నియోజికావర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ ముదిరాజ్ నాయకులు కోనం గెరి హన్మంతు



**నారాయణపేట మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్క వ్యక్తికి సంక్షేమ పథకాలు అందాలని ఉద్దేశ్యంతో నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రతి గ్రామం లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది ముఖ్యంగా పట్టణంలోని 15 వార్డులోని ప్రతి ఒక్కరూ తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలి. కావున మన నియోజక వర్గం లోని యువత అందరూ కూడా పాల్గొని అర్హులకు ధరకాస్తు పత్రం నింపడం లో సహాయం చేయాలని పేట నియోజిక వర్గ కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ సీనియర్ నాయకులు కొనం గేరి హన్మంతు ప్రకటనలో తెలిపారు.

# ఈనెల 28న సిపిఎం జిల్లా విస్తృత సమావేశాలు

## - జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ఈనెల 28జిల్లా విస్తృత సమావేశం నాగర్‌కర్నూల్‌లో కామ్రేడ్‌జి సీపీఎం పార్టీ జిల్లా విస్తృత సమావేశం ఉదయం 10 గంటలకు నాగర్ కర్నూల్లో జరుగుతుందని పార్టీ కార్యదర్శి వర్దం పర్వతాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశనికి జిల్లా కమిటి సబ్యులు, శాఖ కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, జిల్లా ప్రజా సంఘాల సభ్యులు పాల్గొనాలి. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ వెస్లీ ,కామ్రేడ్ సాగర్ పాల్గొంటారు. అందరూ సకాలంలో రాగలరు.

# పెండింగ్ చలాన్ రాయితీ సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ ఐ శివకుమార్



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో స్వంత వాహనాలు కలిగి ఉన్న ప్రజలు వారి వారి వాహనాలపై ఉన్నటువంటి జరిమానాలు,పెండింగ్ చలాన్ ఉంటే వారు ,ప్రభుత్వ ప్రవేశ పెట్టినటువంటి, ప్రభుత్వ ఉత్తర్వు అయినా జీ ఒ సంఖ్య 659 ప్రకారం వాహనాలు పైన ఉన్న పెండింగ్ చలాన్ లో రాయితీ ప్రకటించడం జరిగింది.అవి మంగళవారం నుండి అమలులో ఉంది,కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రేవల్లి పోలీసు ఎస్ ఐ శివకుమార్ పత్రిక ముఖంగా తెలిపారు,వివిధ వాహనాల చాలన రాయితీ లు కింది విధంగా ఉన్నాయి, అవి ద్వి చక్రా వాహనాలపై ఉన్న చలనా లపై 80 శాతం రాయితీ,కార్లు,జీప్ లు మొదలగు నాలుగు చక్రాల వాహనాల చలనా లపై 60 శాతం రాయితీ ఉందని ,ప్రజల ఈ అవకాశాన్ని ఉపయోగించు కొని తమ వాహనాల పై ఉన్న పెండింగ్ ఛలనా చెల్లించి సాఫీగా ప్రయాణాలు చేసుకోవాలి అని పేర్కొన్నారు.

# చెరుకు లారీ ఢీకొట్టగా వ్యక్తి మృతి



**నర్వ మేజర్ న్యూస్ :** నర్వ మండల పరిధిలోని పెదకడుమూరు గ్రామ శివారులో చెరుకులారి ఢీకొని బైకు నడిపే వ్యక్తి మృతి చందడం జరిగింది తేదీ 26. 12.2023 నాడు నల్లబోతుల ఎర్రి స్వామి తండ్రి పోలయ్య 30 వయస్సు గ్రామం క్రిస్టియన్ పల్లి మహబూబ్నగర్ జిల్లా ఇతను భార్య కొడుకు తన బైక్ పై పడమటి ఆంజనేయస్వామి టెంపుల్ దర్శనం అనంతరం జూరాల కు పోవుచుండగా రాత్రి 10 గంటల సమయంలో పెద్ద కడుమూర్ గ్రామ శివారులో తన బైకు ఎదురుగా వస్తున్న చెరుకు లారీ అతి వేగంగా ఆ జాగ్రతగా వచ్చి డీకోటగా ఎర్రి స్వామి కింద పడటంతో తలకు బలమైన రక్త గాయమైనది అక్కడికక్కడే చనిపోయాడు భార్య పిల్లలకు ఎలాంటి గాయాలు కాలేదు అని భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది అని ఎస్ఐ తెలిపారు.

# విద్యాసహాయాన్ని సద్వినియోగం చేసుకోండి

## - నిరుపేద మెరిట్ విద్యార్థులకు నగదు అందజేత - కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి



మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తున్న కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి

**తెలకపల్లి మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు సిగ్మా మైక్రో సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ సి ఎల్ ఆర్ విద్యా సంస్థ సభ్యులు చీమర్ల దామోదర్ రెడ్డి అందిస్తున్న విద్య సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సిఎల్ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8,9,10 వతరగతి మెరిట్ విద్యార్థులకు 2 నెలలకు సంబంధించి33 వేల 200ల రూపాయల నగదు పురస్కారాలను నిరుపేద మెరిట్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు ఈ నగదు పురస్కారాలను అందజేసినట్లు వారు తెలిపారు ఈ మెరిట్ పారితోషకాన్ని సి దామోదర్ రెడ్డి గత 7 సంవత్సరాలుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించడం గొప్ప విషయమని అన్నారు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఎదిగి నిరుపేద విద్యార్థులకు తమ తోడ్పాటును అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సి ఎల్ ఆర్ విద్యాసంస్థ ప్రిన్సిపాల్స్ మర్యాద ప్రకాష్ రెడ్డి, ఎస్ సందీప్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

# పేదల కష్టాలను గుర్తించేది కాంగ్రెస్సే

## - కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రవి ప్రకాష్



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో పేదల కష్టాలను గుర్తించేది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రవి ప్రకాష్ అన్నారు. బుధవారం రోజు అల్లంపూర్ మున్సిపాలిటీ లోని అంబేద్కర్ కాలనీలో పేద ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్రిస్టియన్లకు చీరలు అందజేయాలని ఆదేశాలతో కొంతమంది పేద ప్రజలను కాలనీలో గుర్తించి వారికి చీరలను కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ సీనియర్ నాయకులు ఇస్మాయిల్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలు వారి కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని తీరుతాయని ప్రతి గ్రామ గ్రామంలో పేద ప్రజలను గుర్తించి వారికి కావలసిన వసతులను కాంగ్రెస్ పార్టీ తీరుస్తుందని అన్నారు. నేటి నుండి రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలలో ప్రతి వార్డులలో గ్రామాలలో మున్సిపాలిటీలలో దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు అందరూ పేద ప్రజల దరఖాస్తులను తీసుకునేందుకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఏ ఒక్క పేద ప్రజలు తమ తమ యొక్క దరఖాస్తులను వారి వారి కాలనీలలో దరఖాస్తులను అధికారులకు అందజేయాలని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు సూచించారు. పేద ప్రజలందరికీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్యారెంటీలను ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందని అన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ దేయమని వారు ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు పేద ప్రజల దరఖాస్తులను సంబంధిత అధికారులు తీసుకోవడం జరుగుతుందని ప్రజలకు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

## - మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** ఆపదలో ఉన్న ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కు అండగా ఉంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు అన్నారు. బుదవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దత్తాయపల్లి గ్రామానికి చెందిన సాతర్ల గోవర్ధన్ (40) కుటుంబాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పరామర్శించారు. గత రెండు రోజుల కిందట గోవర్ధన్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. రెండు రోజుల తర్వాత ఆయన మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి దత్తాయిపల్లి వెళ్లి మృత్తుని కుటుంబాని పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నమ్ముకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన కార్యకర్తలకు భరోసా కల్పించారు.మృతుడు గోవర్ధన్ మృతికి సంబంధించి ఇతర కారణాలు ఏవైనా ఉంటే పూర్వాపురాలు పరిశీలించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చూస్తామని ఆయన ఆయన హామిచ్చారు. మృతుడు గోవర్ధన్ కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు. బాధ్యత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, సీనియర్ నాయకులు గొల్ల వెంకటయ్య, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా 1) శ్రీ మహమ్మద్ వలీ బాష తండ్రి సత్తార్ మియ్య, నివాసం తక్కశిల గ్రామం, ఉండవల్లి మండలం, జోగులాంబ గద్వాల జిల్లా, 2) శ్రీ మహమ్మద్ రఫీ తండ్రి సత్తార్ మియ్య, నివాసం ఎర్రవల్లి చౌరస్తా, ఎర్రవల్లి మండలం, జోగులాంబ గద్వాల జిల్లా, అయిన మేము జోగులాంబ గద్వాల జిల్లా, ఇటిక్యాల మండలం (ఎర్రవల్లి మండలం) తిమ్మాపుర & గ్రామ శివారులో రెండు ప్లాట్లు అనగా 1) ప్లాటు నెం.159/డి, సర్వే నెం.431, 432 పైకి మరియు 2) ప్లాటు నెం.28, సర్వే నెం.462, 462/ఎ/3, 463/బి పైకి, లను డాక్యుమెంట్ నెం.3459/2009 ద్వారా విక్రయం ద్వారా పొందియున్నారు. కాని డాక్యుమెంట్ నెం.3459/2009ను వారు ఎర్రవల్లి చౌరస్తాలో గృహమును మార్చేటప్పుడు పొగొట్టుకున్నారు, అవి ఎక్కడ ఉన్నవి కనిపించడం లేదు. ఎంత వెతికినను దొరకడం లేదు అని చెప్పినారు. ఈ డాక్యుమెంట్ అలంపూర్ సబ్-రిజిస్టరు కార్యాలయం నందు రిజిస్టరు కాబడినది. కాబట్టి ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం ఏమనగా ఈ డాక్యుమెంట్ ఎవరికైనను దొరికిన యెడల ఈ క్రింది ఆఫీస్ అడ్రస్‌కు తెలియజేయగలరు.

Sd/- ABDUL MUQEED
B.Tech., LLB.,
ADVOCATE
H.No.1-4-3/J/27 & 28,
BHEEM NAGAR, GADWAL - 509125
JOGULAMBA GADWAL (DIST)
CELL NO. 9959369735,
9912693934

## సందెపురాళ్ల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మఖ్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం నిర్వహించిన సందెపురాళ్ల పోటీల్లో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. కీ.శే. ఆడెం లక్షణ్ణ రిటైర్డ్ టీచర్ కుమారుడు ఆడెం గోపి(సాయి గణేష్ మొబైల్స్) దాతలుగా... మొదటి బహుమతి కింద గుడెబల్లూర్ కు చెందిన సూరి(108 కేజీలు)కు 10 తులాల వెండి, రెండో బహుమతి కింద రన్నరప్ కున్సికి చెందిన నరసింహ (105కేజీలు) కు 6 తులాల వెండి, మూడో బహుమతి కింద ముదుమాల్ కు చెందిన రాము (100 కేజీలు) కు 3 తులాల వెండి అందజేశారు. అనంతరం సందెపురాళ్ల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని పలువురు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఈవో శ్యాంసుందరాచారి, అర్చకులు ప్రాణేశాచారి, అరవిందాచారి, సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోండి

### - యువజన నాయకులు హరిందర్ రావు



**గండీడ్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ హరిందర్ రావు అన్నారు.బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేదల అభివృద్ధికోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి అమలు చేస్తామని ఈనెల డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ఆరు గ్యారెంటీలు మహాలక్ష్మి, గృహజ్యోతి,రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఆయా గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలలో అన్ని పథకాలకు ఒకే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు గ్రామ సభలలో చర్చించి ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చే విధంగా పథకాలు అమలు చేస్తామని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులలో ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరి వివరాలు సేకరించడం శుభ పరిణామం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్ని వర్గాల పేదలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో లబ్ధి చేకూరుతుంది అని అన్నారు.

## ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోండి

### - మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇస్రంపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేదల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి అమలు చేస్తామని ఈనెల డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ఆరు గ్యారెంటీలు మహాలక్ష్మి, గృహజ్యోతి,రైతు భరోసా, చేయూత,ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఆయా గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలలో అన్ని పథకాలకు ఒకే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు గ్రామ సభలలో చర్చించి ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చే విధంగా పథకాలు అమలు చేస్తామని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులలో ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరి వివరాలు సేకరించడం శుభ పరిణామం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్ని వర్గాల పేదలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో లబ్ధి చేకూరుతుంది అని వారు అన్నారు.

# నేటి నుంచి ప్రజా పాలన గ్రామసభలు



పానగల్ ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**పానగల్ (మేజర్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలు పానగల్ మండలంలోని గ్రామాలలో గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు గాను ఎనిమిది రోజులపాటు విడతలవారీగా గ్రామసభలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు గృహజ్యోతి చేయూత పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు అభయ హస్తం పేరుతో ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న ఒకే దరఖాస్తు ఫారంలో ప్రజలు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. మండల ప్రత్యేక అధికారిగా మత్స్యశాఖ ఏడి రెహమాన్ కొనసాగనుం డగా గ్రామాల ప్రత్యేక అధికారులుగా తహసిల్దార్ రాంబాయి, ఇన్చార్జ్ ఎంపీడీవో రఘురామ్, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ల పర్యవేక్షణలో గ్రామసభలు కొనసాగులున్నాయి. నివాస గృహాల ప్రతిపదికన కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ప్రజా పాలన గ్రామసభల నిర్వహణపై సమీక్ష మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నుంచి ప్రారంభం కాన్న ప్రజా పాలన గ్రామసభల నిర్వహణపై బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి రహమాన్, ఇన్చార్జి ఎంపీడీవో రఘురాం తాహసిల్దార్ రాంబాయిలు గ్రామసభల నిర్వహణపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా స్థానికంగా ఉండే అధికారులు సిబ్బంది ప్రజలకు సహకరించాలని సూచించారు. దరఖాస్తులు చేసుకునేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఎస్ఐ వేణు, డిప్యూటీ తహసిల్దార్ అశోక్, ఏపీఎం సక్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి మహిళా ఖోఖో పాటిలకు ఎంపికైన క్రీడాకారులు



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** పాలమూరు యూనివర్సిటీ ఉమెన్స్ ఖోఖో జట్టు ఈనెల 28 నుండి 30 వరకు సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు తిరువారుర్‌లో జరుగు, సౌత్ జోన్ జాతీయస్థాయి ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో పోటీలలో పాల్గొను జట్టు కోచ్‌గా మక్తల్ మండలం, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల కర్ని పిఈటి బి.రూపను, పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లక్ష్మీకాంత్ రాథోడ్ నుండి సమాచారం అందినట్లు ఎన్ఐఎస్, ఖోఖో కోచ్ బి. రూప సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, విలేకరుల సమావేశంలో తెలిపారు. ఖోఖో కోచ్ బి. రూప మాట్లాడుతూ కోచ్ గా నియమించినందుకు వైస్ ఛాన్సలర్ లక్ష్మీకాంత్ రాథోడ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, సౌత్ జోన్ జాతీయస్థాయి ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో పాల్గొంటున్న, పాలమూరు యూనివర్సిటీ మహిళా ఖోఖో జట్టు విజయ కొరకు, మహిళలకు చక్కని క్రీడా మెలకువలను తెలిపి, జట్టు విజయానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఖోఖో కోచ్గా ఎంపికైన పిఈటి బీ.రూపను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లక్ష్మీకాంత్ రాథోడ్, ప్రిన్సిపల్ కృష్ణయ్య, పిడి డాక్టర్ వై. శ్రీనివాస్, రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి.గోపాలం, జిల్లా డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, కర్ని పాఠశాల హెచ్ఎం రఘువీర్ నామాజీ ఉపాధ్యాయ బృందము అభినందించారు. అలాగే ఈనెల 28 నుండి 30 వరకు సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు తిరువారుర్ లో జరుగు సౌత్ జోన్ జాతీయస్థాయి ఇంటర్ యూనివర్సిటీ మహిళా ఖోఖో పోటీలకు మక్తల్ మండలం గుర్లపల్లి గ్రామానికి చెందిన అనిత, ఇందు ఉస్మానియా యూనివర్సిటీ ఖోఖో మహిళ జట్టుకు ఎంపికైనట్లు కోచ్ బీ.రూప తెలిపారు. అనిత ప్రస్తుతము గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ దోమలగూడ హైదరాబాదులో పిఈటి ట్రైనింగ్ చేయుచున్నది. ఇందు ఇందిరా ప్రియదర్శిని మహిళా కళాశాల హైదరాబాదులో డిగ్రీ చదువుతూ ఇద్దరు ఈనెల 20న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన రాష్ట్రస్థాయి మహిళా ఖోఖో ఎంపికలో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు కోచ్ బి.రూప తెలిపారు. జాతీయ స్థాయి మహిళా కోకో పోటీలకు ఎంపికైన అనితను, ఇందును అందుకు కృషి చేసిన కోచ్ పిఈటి బి.రూపను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, విలియం, రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా డివైస్ఓ వెంకటేష్ శెట్టి, గుర్లపల్లి సర్పంచ్ శేఖర్‌రెడ్డి, జిల్లా క్రీడా సంఘాల అధ్యక్షకార్యదర్శులు, క్రీడాకారులు అభినందించారు.

## ప్రజలకు చేరువలా పాలన అందించడానికి ప్రజా పాలన

### - ఎంపీడీవో గీతాంజలి - మండలంలో నేటి నుంచి జనవరి 4 వరకు ప్రజా పాలన గ్రామసభలు

**లింగాల, మేజర్‌న్యూస్:** ప్రజలకు చేరువలా పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఎంపీడీవో గీతాంజలి కోరారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ నిరుపేద, అణగారిన వర్గాల అభిప్రాయాలకు అనుగుణంగా మెరుగైన పరిపాలన అందించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. 6 గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేసే విధంగా చూడడంతో పాటు ప్రజల ముంగిట పరిపాలన తీసుకొని వచ్చి వివిధ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగా నేడు అంబటిపల్లి, 29న లింగాల, 30న రాయవరం, క్యాంపు రాయవరం, మఖ్దంపూర్ కేసి తాండ, వల్లభాపూర్, 2న అప్పాయిపల్లి,ఎంసీ తండా, కొత్తకుంటపల్లి, రాంపూర్ ,3న అవుసలికుంట, దారారం, పద్మన్నపల్లి, సురాపూర్, దత్తారం,4న అప్పాపూర్ పెంట, చెన్నంపల్లి, శ్రీరంగాపురం, జిలుగుపల్లి, బాకారం, శాయిన్ పేట గ్రామ సచివాలయాలలో షెడ్యూల్ ప్రకారంగా తాను తహసిల్దార్ ఉమ పర్యవేక్షణలో అధికారుల బృందం నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి ,ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకం లబ్ధిదారుల ఎంపిక కోసం అర్హులైన వారు ఆయా పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రజలకు సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారికతను చేకూర్చడం కోసం లక్ష్యంగా పెట్టుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

## అభయ హస్తం ఆరు పథకాలలో భాగంగా ఫామును రిలీజ్ చేసిన 19వ వార్డు కౌన్సిలర్ షేక్షావలి



**అయిజ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆరు పథకాలను అమలులో భాగంగా దరఖాస్తు ఫారంను బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విడుదల చేయగా నాయకులు తమ తమ నియోజకవర్గంలో విడుదల చేసుకుంటున్న పక్షంలో ఐజ మున్సిపాలిటీ కౌన్సిలర్ అయిన మాస్టర్ శిక్షావలి ఆచారి అభయహస్తం ఫారములు విడుదల చేశారు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో జరిగిన మీటింగ్లో శిక్షావలాచారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని నేటి నుంచి జనవరి 6వ తారీకు వరకు ప్రజా పాలన దరఖాస్తులను తీసుకోపడుతుందని అర్హులైన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని లబ్ధి పొందాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిన ఐదు గేలరీల లబ్ధి పొందేందుకు ఈ అప్లికేషన్ ఫామ్ విడుదల చేయండి. ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ గిత్తల దేవరాజు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సాంబశివుడు, బీసీ సెల్ అధ్యక్షుడు బసవరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజు నారాయణ, కృష్ణారెడ్డి, అంజి గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పౌలు, నక్క స్వామిదాసు, జూలకంటి మార్క్ సంఘాల మలకంటి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల దరఖాస్తు పత్రాన్ని విడుదల చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు



**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** నేటి నుండి ఆరోగ్యానికి ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు బుధవారం రోజు అల్లంపూర్ లోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జడ్పిటిసి భర్త శంషాద్ ఇస్మాయిల్ 6 గ్యారంటీ ల దరఖాస్తు పత్రాన్ని అంగన్వాడీల టీచర్ల ఆధ్వర్యంలో విడుదల చేశారు. మున్సిపాలిటీలోని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఆరు గ్యారెంటీ ల కొరకు దరఖాస్తు ఫారాని సద్వినియోగం చేసుకొని వారి వారి గ్రామాలలో వార్డులలో దరఖాస్తును పూర్తి చేసి వాటికి సంబంధించిన పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్ ప్రజలను కోరారు. ఎవరు ఎలాంటి ఇబ్బందులు పడకుండా దరఖాస్తు ఫారంలో ఎలాంటి తప్పు పూలు లేకుండా చూసుకొని సంబంధిత అధికారులకు దరఖాస్తులను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ మున్సిపాలిటీలోని అంగన్వాడి టీచర్లు నర్మదా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై నర్వ ఎస్ఐ ముఖ్య సూచనలు

### - నర్వ ఎస్సై సి.కురుమయ్య



**నర్వ మేజర్ న్యూస్ :** ప్రస్తుతం చలి కాలం కాబట్టి మంచు దుప్పటి కప్పేస్తోంది. ఉదయం 8 గంటలకు కూడా సూర్యుడు మంచు తెరల నుంచి వెలుగునివ్వడం లేదు. దీంతో రోజువారి పనులు చేసుకునే వారికి తీవ్ర ఆటంకంగా మారింది. ముఖ్యంగా వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. జిల్లాలో నారాయణపేటలో– రాయచూరు, గద్వాల, హైదరాబాద్, మహబూబ్నగర్ వంటి జాతీయరాహదారుల్లో మంచుదుప్పటి కప్పేస్తుండటంతో రోడ్డు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అయితే, కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చని ఎస్సై సి కురుమయ్య సూచిస్తున్నారు. ఈ జాగ్రత్తలు తప్పనిసరి: దట్టమైన పొగమంచు ఎన్నో రోడ్డు ప్రమాదాలకు కారణమవుతోంది. వాతావరణ మార్పుల వల్ల సీజన్‌ను బట్టి పొగమంచు దట్టంగా పెరుగుతోంటుంది. పొగమంచు కమ్ముకున్న సమయంలో ప్రయాణాలు చేసే వారు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటోంది అని అన్నారు. దట్టమైన పొగమంచులో వెళ్లేటప్పుడు కారులోని విపత్తు హెచ్చరికల లైటు ఆన్ చేయాలి. ఇలా చేయడం ద్వారా రహదారి మీద మన కారు ఉనికిని ఇతర వాహనదారులు గుర్తించే అవకాశం ఉంటుంది. పొగమంచులో వెళ్లే సమయంలో ఎదురుగా వచ్చే వాహనాల మీద దృష్టి ఉంచాలి. ఇవన్నీ జరగాలంటే తక్కువ వేగంతో వాహనం నడిపితేనే సాధ్యమవుతుంది. జాతీయ, రాష్ట్ర రహదారులపై ఉన్న రేడియం లైనింగ్ గుర్తులను అనుసరిస్తూ వాహనం నడపాలి. వంతెనలు, ఇరుకైన రోడ్డు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తెలుపు, పసుపు రంగుల్లో రోడ్డు మార్కులను గమనించాలి. పొగమంచు కారణంగా కారులో ముందు, వెనుక వైపు అద్దాల మీద తెల్లగా మంచు పేరుకుపోతుంది. దీని వల్ల రహదారి సరిగా కనిపించదు. కార్లలో డీ ఫాగర్‌ను వేయడం ద్వారా అద్దాలపై పేరుకుపోయిన మంచు కరిగి పోతుంది. దట్టమైన పొగ మంచులో మన మనసునంతా డ్రైవింగ్‌పైనే కేంద్రీకరించాలి. అందుకోసమే వాహనంలో మ్యూజిక్ సౌండ్ తక్కువగా, వీలైతే ఆఫ్ చేయడం ఉత్తమం. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపకండి. ముందు వెళుతున్న వాహనానికి కనీస దూరం పాటించాలి. దీనివల్ల ఆ వాహనాలు పొరపాటున ప్రమాదానికి గురైతే వెంటనే మనం పక్కకు తప్పుకునే అవకాశం ఉంటుంది. పొగ మంచులో ఎదుటి వాహనాలను టెయిల్ లైట్లు, బ్రేక్ లైట్ల ద్వారా అనుసరించవచ్చు. వాహనాల హెడ్‌లైట్ల పనితీరును ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ఒక లేటు మాత్రమే పనిచేస్తున్నా, లైట్లు తక్కువగా వెలుగుతున్నా ప్రయాణం వాయిదా వేసుకోవడం ఉత్తమం. జాగ్రత్తగా వాహనాలు నడపండి : పొగ మంచు అధికంగా ఉన్న సమయంలో అత్యవసరం అనుకుంటేనే ప్రయాణాలు చేయండి. ఎక్కువ స్పీడు వెళ్లకుండా తక్కువ స్పీడులో వాహనం నడపాలి. పూర్తి దృష్టి వాహనంపై ఉంచాలి. రోడ్డు పూర్తిగా మంచుతో కమ్మేసి ఉంటే వాహనాలను రెస్ట్ ఏరియాలో పార్క్ చేసుకోవడం మంచిది. రోడ్డుకు పక్కనే వాహనాలు నిలిపే వారిపై చర్యలు తీసుకుంటాం. అత్యవసరం అయితే తప్ప, రాత్రి సమయాల్లో ప్రయాణం చేయక పోవడం మంచిది.

## నేటి నుంచి ప్రజా పాలన : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు బుధవారం వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. డిసెంబర్ 28 నుండి జనవరి 6వరకు రాష్ట్రంలో నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో బుధవారం ఉదయం మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జడ్పి చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల శాసన సభ్యులు, జిల్లా ఎస్పీ లతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశానికి వనపర్తి జిల్లా నుండి జడ్పి చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి, శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వనపర్తి జిల్లాలో ప్రజాపాలన నిర్వహణలో చేపట్టిన కార్యక్రమాలను ఇంఛార్జి మంత్రి కి వివరించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం గావించడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు ముందుగానే రూపొందించిన దరఖాస్తు ఫారాలను అందించి వాటిని పూర్తి చేయించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దరఖాస్తు స్వీకరించిన అనంతరం వారికి రసీదు ఇవ్వడం జరుగుతుందని, ప్రజాపాలన కార్యక్రమం ఏ గ్రామంలో ఎప్పుడు నిర్వహించడం జరుగుతుంది, మున్సిపాలిటీ లో ఎక్కడ ఎప్పుడు అనే పూర్తి నివేదిక రూపొందించి ప్రచారం చేయడం జరిగిందన్నారు. షెడ్యూల్ అందరికీ తెలియజేసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని, దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. సమన్వయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న. రాష్ట్ర వైద్య ,ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి సి.దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారులకు అందించాలన్న బాధ్యతతో ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని, ఒక బాధ్యతతో సక్రమంగా వాటిని ప్రజలకు అందించే ఆలోచనతోనే ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టామని, ఇందులో భాగంగానే 6 గ్యారంటీల ను అమలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. అధికార గణం ప్రజల ముందుకు వెళ్లి వాటిని ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు అధికారులు గ్రామాలకు వెళ్లి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు దరఖాస్తులను స్వీకరించిన అనంతరం కూడా ఇద్దరు అధికారులు గ్రామాల్లో కొనసాగుతూ ప్రజల వద్ద నుండి తప్పిపోయిన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తానని తెలిపారు. కార్యక్రమం అనంతరం మిగిలిపోయిన వారు పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తులు ఇవ్వవచ్చని చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని ఇచ్చిన వాగ్దానాన్నింటిని నెరవేరుస్తామని, ప్రజా పాలన కార్యక్రమం అమలుకు మరిన్ని సూచనలు ఇస్తే పాటిస్తామని తెలిపారు.
- ఈ సమావేశంలో పాల్గొన్న వనపర్తి జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా తెలంగాణ వచ్చిందని, ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టామని, అధికార యంత్రాంగమే ప్రజల వద్దకు వెళ్లి దరఖాస్తులు తీసుకుంటున్నదని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమం పై విస్తృతంగా ప్రచారం చేయాలని, ఎవరికి ఇబ్బంది కలగకుండా దరఖాస్తులను స్వీకరించాలని, వీలైనన్నీ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, కలెక్టర్లు,జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజాపాలన కార్యక్రమం పై అన్ని రకాలుగా ప్రచారం నిర్వహించాలని కోరారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని ఆయన అన్నారు. వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల రుణమాఫీని అమలు చేసే సమయాన్ని తెలియజేయాలని, అలాగే అన్ని హామీల హామలను ఎప్పటినుండి ప్రభుత్వం అమలు చేస్తుందో తెలియజేయాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ఈనెల 28 నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో తీసుకునే 6 గ్యారంటీల దరఖాస్తులతో పాటు అదనంగా రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులను సైతం తీసుకోవాలని, పార్టీలకతీతంగా దరఖాస్తుల స్వీకరణ జరగాలన్నారు. రేషన్ కార్డుల దరఖాస్తుల పై ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రం వద్ద అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పి. రాములు, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లు, శాసన సభ్యులు, వనపర్తి జిల్లా ఎస్పీరక్షిత రక్షిత కృష్ణమూర్తి , వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.తిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసీకై కుస్తీ పడుతున్న ప్రజలు, పట్టించుకోని అధికారులు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో గత కొన్ని రోజులుగా ప్రభుత్వం తక్కువ రేటుకే వంటగ్యాసులు తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కేవలం 500 కే ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్న తరుణంలో ఈకేవైసి చేసుకుంటేనే ప్రభుత్వం కల్పించే రాయితీలో అవకాశం ఉంటుందని వచ్చిన వార్తలను ప్రజలు బేస్ చేసుకుని ఈకేవైసి చేసుకోవడానికి గ్యాస్ ఆఫీసుల దగ్గరకు బారులు తీరుతున్నారు. ఈ తరుణంలో ఐజ పట్టణ పరిధిలో ఉన్న హెచ్పి గ్యాస్ ఆఫీస్ లో గత రెండు రోజులుగా ఈ కేవైసీ నడుస్తోంది అయితే ఈ సమయంలో ప్రజలు ఈకేవైసి చేసుకోవడానికి ఆఫీస్ దగ్గరకు బార్లు తీరగా గమనించిన సిబ్బంది ఇంటి దగ్గరికి వచ్చి ఈకేవైసి పూర్తి చేస్తారని చెప్పగా ఇంటి దగ్గరకు వచ్చిన సిబ్బందిని అడగగా మాకు ఆ పని రాదని వారు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో మళ్లీ ఆఫీస్ దగ్గరకు వచ్చి డొక్కాడితే గాని పూట గడవని ప్రజలు రోజుకు వచ్చే కూలిని వదులుకొని పడిగాపులు కాస్తూ అక్కడ కూలి డబ్బులని వృధాగా చేసుకొని ఇక్కడ ఈ పనిని పూర్తి చేసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎంత జరుగుతున్న ప్రజలు నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహరిస్తున్నారు దయచేసి ఇప్పటికైనా ప్రజలపై కనికరం చూపి అధికారులు చొరవ తీసుకొని అయిజలో ఉన్న గ్యాస్ ఆఫీసును సందర్శించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్య తీసుకుని ఈ ఈకేవై సి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.



## జనవరి 5నుండి మైసమ్మ దేవాలయ జాతర మహోత్సవాలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్..** నవాబ్ పేట మండలం పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ జాతర మహోత్సవాలు జనవరి 5 నుంచి ప్రారంభం అవు తాయి అని ఆలయ కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి, చైర్మన్ కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జాతర మహోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు.

## మంత్రి రాజనర్సింహకి ఘనసాగతం పలికిన కౌకుంట్ల నాయకులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి విచ్చేసిన వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ మరియు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కి ఘనస్వాగతం పలికిన కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ యువ నాయకుడు రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## నేడు ప్రజా పాలన గ్రామసభలకు అధికారులనియామకం

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ ,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ప్రజా పాలన గ్రామసభలను నేటి నుంచి వచ్చే నెల జనవరి 6 వరకు నిర్వహిస్తున్నారు. ఈ ప్రజా పాలన గ్రామసభల లో ఆయా గ్రామాల్లోని లబ్ధిదారుల నుంచి దరఖాస్తు పత్రాలను మండల గ్రామస్థాయి అధికారులు స్వీకరిస్తారని గ్రామసభల పర్యవేక్షణ అధికారులు తహసిల్దార్ కృష్ణయ్య ఎంపీడీవో శ్రీనివాసరెడ్డిలు తెలిపారు గురు వారం చిన్నచింతకుంట లోని సంత బజారులో, ఎదులాపూర్, ఉంద్యాల, చిన్న వడ్డేమాన్ లోని గ్రామ సచివాలయంలో, 29న పర్దీ పూర్, గోప్య నాయక్ తండ, బండర్ పల్లి ,పల్లమర్రి, 30న లాల్ కోట, నెల్లికొండి, 2024 జనవరి 2న వడ్డేమాన్, ధమగ్నాపూర్, 3 న మద్దూర్, అల్లీపూర్, అమ్మాపూర్, గూడూరు, 4 న సీతారాంపేట్, కురుమూర్తి గ్రామాలలోని గ్రామ సచివాలయాల్లో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహిస్తున్నారు. ఈ గ్రామ సభలకు తహసిల్దార్ ఎంపీడీవో లు రెండు విభాగాలుగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ప్రజాపాలన గ్రామసభలను మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.

## కౌకుంట్లలో పుట్టు చీర మహోత్సవంలో పాల్గొన్న మండల నాయకులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో సూరక్క వెంకటన్న ఇంద్రమ్మ దంపతుల కూతురు పుట్టు చీర మహోత్సవంలో పాల్గొన్న ఎంపిటిసి కిష్టన్న, బిఆర్ఎస్ నాయకులు షేక్ అబ్దుల్ జాంగిర్, గొల్ల బాలస్వామి , నారాయణా,గొల్ల శాంతన్న, నరసింహ, గొల్ల వెంకటన్న, బాబుజాని, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పక్షపాతి ఎర్రజెండా : సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య



**వంగూరు మేజర్న్యూస్:** దేశంలో పేద ప్రజల కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్నది సిపిఐ పార్టీ ఎర్రజెండా మాత్రమే అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య అన్నారు. చారకొండ మండల కేంద్రంలో బుధవారం సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఐ పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ కాన్పూర్లో సిపిఐ పార్టీని ఐదు మందితో ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ముందుండి పోరాడిందని గుర్తు చేశారు. పేదవాడికి గూడు గుడ్డ తిండి కావాలన్నారు. దున్నే వాడికి భూమి కావాలన్నారు. సిపిఐ పార్టీ నిరంతరం పేద ప్రజలు కార్మికులు కర్షకులు మహిళలు విద్యార్థులు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాసులు మద్ది నారాయణరెడ్డి అశోక్ గౌడ్ ఏఐటీయూసీ వెంకటేష్ మొగిల్ల శ్రీనివాసులు అర్జునయ్య గౌడ్ జెసిబి వెంకటయ్య కృష్ణయ్య రాములమ్మ బొంతులక్ష్మమ్మ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలి - ఇన్‌చార్జి ఆర్డిఓ రామ్ రెడ్డి






**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీలకు ప్రజా పాలన కార్యక్రమాన్ని ఈనెల 28వ నుంచి జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని గ్రామ, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నాగర్ కర్నూల్ ఇంచార్జ్ ఆర్డీవో రామిరెడ్డి సూచించారు. బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం సర్పంచులు ఎంపీపీలు ఎంపీడీవోలు తాసిల్దారులతో ఈనెల 28 నుంచి జరగబోయే ప్రజా పాలన కార్యక్రమం పై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా ప్రజల నుంచి దరఖా స్తులు తీసుకుంటామని, అర్హత ఉన్న వారు గ్రామ సభల్లో అధికారులు దరఖాస్తులు అందజేస్తారని ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు భాగ్యస్వాములై అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఆయన సూచించారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత అధికారులు రసీదు ఇస్తారని తెలిపారు. అధికారులు ప్రతి గ్రామానికి వెళ్లి ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు ఒక గ్రామం, మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు మరో గ్రామానికి వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తారని, గ్రామ సభ వద్దకు వచ్చిన ప్రతి ఒకరి వద్ద నుంచి తీసుకుంటారని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా చూడాలని ఆయన ప్రజా ప్రతినిధులకు సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించిన అని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. జడ్పీ సీఈఓ ఉష మాట్లాడుతూ గ్రామస్తుల నుండి వచ్చే ఫిర్యాదులను తీసుకోవడానికి సరిపడా కౌంటర్లు ఏర్పాటు చేయడం, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తదితర అంశాల పట్ల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆమె సూచించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించే ప్రజా పాలన వివరాలను డిఎల్పిఓ రామ్మోహన్ రావు వివరించారు. ఈ కార్యక్రమంలో నాగర్ క ర్నూల్ నియోజకవర్గ సర్పంచులు ఎంపిటిసిలు ఎంపీపీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపుపై రాయితీలను సద్వినియోగం చేసుకోండి - రాజాపూర్ ఎస్ఐ వెంకట్ రెడ్డి



**రాజాపూర్, మేజర్న్యూస్:** రాష్ట్రంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు జరిమానాలు ఎదుర్కొంటున్న వాహనదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పిందని, న్యూ ఇయర్ నేపథ్యంలో పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపుపై భారీ రాయితీలు అందిస్తుందని, రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలని రాజాపూర్ ఎస్ఐ వెంకట్ రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనాలు, ఆటోలపై చలాన్ల మొత్తంలో ప్రభుత్వం 80 శాతం రాయితీ ఇచ్చిందని అలాగే కార్లు, ట్రక్కులు, ఇతర భారీ వాహనాలపై పెండింగ్ చలాన్ల మొత్తంలో 60 శాతం రాయితీని, ఆర్టీసీ డ్రైవర్లకు, తోపుడు బండ్ల వారికి 90 శాతం రాయితీని ప్రకటించినట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 26 నుంచి జనవరి 10వ తేదీ వరకు పెండింగ్ చలాన్లను రాయితీతో చెల్లించుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులో రాయితీలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారని పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపుపై వాహనదారులు స్పందించి రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వెంకట్ రెడ్డి కోరారు.

## నేటి నుండి ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ - ఎంపీడీవో జె. భాస్కర్

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రజా పాలన కార్యక్రమంలో భాగం కింగా 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ గురువారం నుండి నుండి నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జె. భాస్కర్ బుధవారం సాయంత్రం తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మరియు ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావుల ఆదేశం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ప్రారంభవుతున్నందున మొదటగా మండలంలోని తెలకపల్లి మరియు పెద్దపల్లి గ్రామాలలో ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వారు తెలిపారు. తెలకపల్లి లో ఎంపిడిఓ భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ప్రాంగణంలో 10 కౌంటర్ లు, పెద్దపల్లి లో ఎంపీ ఓ వెంకట్ ఆధ్వర్యంలో రైతు వేదిక లో 9 కౌంటర్ లలో దరఖాస్తులు తీసుకోనున్నట్లు వారు తెలిపారు. కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డ్, తెల్ల రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు చేయాలని సూచించారు.



వివరాలు తెలుపుతున్న ఎంపీడీవో భాస్కర్

# సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందాలి

## - వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ











**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారులకు అందించాలన్న బాధ్యతతో ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు రాష్ట్ర వైద్య ,ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి సి.దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించి ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించనున్న ప్రజా పాలన కార్యక్రమం సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని, ఒక బాధ్యతతో సక్రమంగా వాటిని ప్రజలకు అందించే ఆలోచనతోనే ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టామని, ఇందులో భాగంగానే 6 గ్యారంటీల ను అమలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. అధికారగణం ప్రజల ముందుకు వెళ్లి వాటిని ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు అధికారులు గ్రామాలకు వెళ్లి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు దరఖాస్తులను స్వీకరించిన అనంతరం కూడా ఇద్దరు అధికారులు తప్పిపోయిన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. కార్యక్రమం అనంతరం మిగిలిపోయిన వారు పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తులు ఇవ్వవచ్చని చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని ఇచ్చిన వాగ్దానాన్నింటిని నెరవేరుస్తామన్నారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు, అధికార యంత్రాంగమే ప్రజల వద్దకు వెళ్లి దరఖాస్తులు తీసుకుంటున్నదన్నారు. ప్రజా పాలన కార్యక్రమం పై విస్తృతంగా ప్రచారం చేయాలని, విజయవంతం చేసే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, నారాయణపేట కలెక్టర్ కోయ శ్రే హర్ష, మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, లబ్ధిదారులకు ముందుగానే రూపొందించిన దరఖాస్తు ఫారాన్ని అందించి వారు దానిని నింపి ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి , నాగర్ కర్నూలు పార్లమెంటు సభ్యులు రాములు , మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు కావాల్సిన కార్యక్రమాలు ఎప్పటినుండి అమలు చేస్తారో,ఎప్పటి నుండి అందుబాటులోకి వస్తాయో తెలపాలని,కొందరు ఇదివరకే ఆసరా పెన్షన్లు పొందుతున్నందుతున్నందున మహాలక్ష్మి పథకం కింద ఎప్పటినుండి లబ్ధిని అందజేస్తారో చెప్పాలని, రైతు భరోసాను ఎప్పటినుండి అమలు చేస్తారో తెలియజేయాలని, అదేవిధంగా ధాన్యం బోనస్ కు ఒక తేదీని వెల్లడించాలని కోరారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, శాసనసభ్యులు యన్నం శ్రీనివాసరెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గద్వాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత, మక్తల్ శాసనసభ్యులు శ్రీహరి నారాయణ పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి,జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, మహబూబ్నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి ,నారాయణపేట జిల్లా పరిషత్ చైర్మన్ వనజమ్మ ,గద్వాల ఆధనపు కలెక్టర్ చౌహాన్, శ్రీనివాసులుమహబూబ్ నగర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, నాగర్ కర్నూల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్, వనపర్తి జిల్లా ఎస్పీరక్షిత పాల్గొన్నారు. శాసనసభ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు ఈనెల 29 ఉదయం 10 గంటల లోగా ఎన్నికల సందర్బంగా వారు చేసిన ఖర్చుల వివరాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలని శాసనసభ ఎన్నికల ఖర్చుల నిర్వహణ కమిటీ నోడల్ అధికారి ,డిసిఒ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఖర్చుల వివరాలు, అకౌంట్లు సమర్పించని అభ్యర్థులు 6 సంవత్సరాల వరకు ఎలాంటి ఎన్నికలలో పోటీ చేసేందుకు అనర్హులుగా ప్రకటించబడతారని, అందువల్ల జిల్లాలోని మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాలలో శాసనసభ ఎన్నికలలో పోటీ చేసిన అన్ని పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు తప్పనిసరిగా వారి ఖర్చుల వివరాలను సమర్పించాల్సిందిగా ఆయన కోరారు. ఈ నెల 29 న జిల్లా ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఖర్చుల వివరాలను తుది నిర్ధారణ చేసి ఎన్నికల సంఘానికి సమర్పిస్తారని ఆయన వెల్లడించారు.















## అనారోగ్యంతో ఉన్న బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**ఐజ మేజర్ న్యూస్ :** అల్లంపూర్ తాలూకా ఇటిక్యాల మండలం వాయిలాల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగారెడ్డి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు బుధవారం ఆపరేషన్ అయిన రంగారెడ్డిని పరామర్శించారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ కురువ పల్లయ్య సీనియర్ నాయకులు పార్టీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ నాగమ్మ కుమారుడు గజ్జి దేవరాజు, లెనిన్, బాబు, చిన్నన్న, స్వామిదాసు, రాజరత్నం, యోబు, ప్రసాద్, బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## లాఠిచార్జ్‌కు బలైన మహమ్మద్ ఖాసిం



**మరికల్ మేజర్ న్యూస్ :** చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ వ్యర్థ పదార్థాలను తరలిస్తున్న ట్యాంకర్ ను అక్టోబర్ 21న పరిసర గ్రామాల ప్రజలు అడ్డుకొని ఆ ట్యాంకర్లు ఏముందో తెలుపాలని నిరసన తెలుపుతున్నడు మహమ్మద్ ఖాసిం 84 సంవత్సరాల వృద్ధుడు ఆ మీటింగ్ చూద్దామని వచ్చాడు. అనంతరం జరిగిన అక్రమ లాఠీచార్జీలో మహ్మద్ ఖాసింకి నడుము విరిగి మంచం పాలు అయ్యి చికిత్స పొందుతూ ఈరోజు సాయంకాలం ఉంధ్యలలో చనిపోయాడు. రేపు ఎక్లస్పూర్‌లో జరుగు అంత్యక్రియల్లో ఇథనాల్ పోరాట కమిటీ ప్రతినిధులు, ప్రజా సంఘాలు, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కాగలరని కోరుతున్నాము. మమ్మద్ ఖాసిం త్యాగాన్ని ఎత్తి పడుదాం. మహమ్మద్ ఖాసిం మృతికి కారణమైన పోలీసులను చట్టప్రకారం శిక్షించాలి. ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని తెలుపుతున్నాము. చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ

## సంస్కృత సర్టిఫికేట్ కోర్సు నేర్చుకోండి



**మహబూబ్ నగర్ విద్యా విభాగం మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్ డిగ్రీ కళాశాల, సంస్కృత భారతీ హైదాబాద్ వారి ఆధ్వర్యంలో సంస్కృత సర్టిఫికేట్ కోర్సును జనవరి 17వ తేది నుండి ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సెంటర్ కన్వీనర్ కెప్టన్. యమ్. విజయ కుమార్ బుధవారం ప్రకటనలో తెలిపారు. సంస్కృతంలో ధారాళంగా మాట్లాడడం కేవలం పది రోజుల్లోనే నేర్చుకోవడాని మంచి అవకాశం అన్నారు. సంస్కృతంలో కొత్తపదాలను తెలుసుకోవడం.సంస్కృత శ్లోకాలు, చదవడం అర్థం చేసుకోవడానికి సులభంగా రాయడం నేర్చు కొనవచ్చు అన్నారు. సంస్కృతంలో పూర్వజ్ఞానం లేకున్న ప్పటికి సంస్కృతాలో మాట్లాడడం నేర్పబడును.ఈ కోర్సులో 15సం ఆపైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, గృహిణులు, ఉద్యోగస్తులు ఎవరైన నేర్చుకొనవచ్చు. 30 రోజుల కోర్సు , 6నెలల కోర్సులతో కూడా చేరవచ్చును. ప్రతిరోజు తరగతులు మధ్యాహ్నం 3 గం నుండి 4.30 గం వరకు నిర్వహించబడును. కోర్సు పుస్తకాలతోపాటు ప్రవేశ రుసుము 450 /- చెల్లించాలి. కోర్సు పూర్తి అయిన తర్వాత కళాశాల వారిచే సర్టిఫికేట్ ఇవ్వబడును.

## గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర ప్రథమ మహాసభలు జయప్రదం చేయండి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ప్రైవేటీకరణ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాలకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలకు, కార్మికులు, ఉద్యోగులు ఉద్యోగస్తులు, సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైనదని, ప్రజలు కార్మికులు రైతులు సంఘటితంగా పోరాడి తేనే తమ బతుకులు బాగుపడతాయని, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రగతిశీల గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర మహా సభలను జనవరి 21న వనపర్తి జిల్లాల్లో నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభలను ఈ మహాసభలకు గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయ జయప్రదం చేయాలని టి యు జిల్లా అధ్యక్షులు వెంకట్ రాములు ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, ఖాదర్ వెంకట్ రాములు కృష్ణయ్య, బాలరాజు వెంకటేష్ రాజు దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## యంత్రీకరణ సాగుపద్ధతితో ఖర్చులు ఆదా

### - వరి నాటు యంత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతులు వ్యవసాయ రంగంలో యంత్రీకరణ పద్ధతి ఉపయోగించడం ద్వారా చాలావరకు ఖర్చులు ఆదా చేసుకోవచ్చు అని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం ఈర్లదిన్నె గ్రామానికి చెందిన మేకల వెంకట్ రెడ్డి కొనుగోలు చేసిన వరి నాటు యంత్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగంలో మూస పద్ధతిని పాటించి అధికమైన ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన చెప్పారు. ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసి యంత్రీకరణ పద్ధతిని ఎంపిక చేసుకుంటే చాలా వరకు ఖర్చు ఆదా అవుతుందని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన పథకం ద్వారా బ్యాంకుల నుంచి లోన్ సదుపాయంతో రైతులకు వరి నాటు యంత్రాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింద న్నారు. రైతులు ఈ యంత్రంపై దృష్టి సారించి ఉపయోగిస్తే వరి నాట్లను సులువుగా వేసుకునేందుకు ఉపయోగపడుతుందని ఆయన సూచించారు. యంత్రం పూర్తి ధర 16.10 లక్షల అవుతుందని ఇందులో 3 లక్షలకు పైగా రాయితీ లభిస్తుందన్నారు. రైతులు ఈ యంత్రంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు అరుణ్, కృష్ణమూర్తి నాయకుడు గొల్ల వెంకటయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల్లో మేధోమధనం జరగాలి

### - డీఈవో రవీందర్

### - సబ్జెక్ట్ ఫోరాల సహకారం అవసరం



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల్లో మేధోమధనం జరిగి బోధనలో నూతన వ్యూహాలకు పదును పెట్టి విద్యార్థులు పాఠ్యాంశాలపై సమగ్రపట్టు సాధించే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలుపరచాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్ వి ఎం సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సబ్జెక్ట్ ఫోరం ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశంలో డీఈవో మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారించాలని వార్షిక పరీక్షల్లో వచ్చే ప్రశ్నాపత్రాలపై సమగ్రహణ కల్పించాలని డీఈవో సూచించారు. ప్రత్యేక తరగతులను తప్పనిసరిగా నిర్వహించాలని వారాంతపు పరీక్షల ద్వారా విద్యార్థులకు విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తూ విద్యార్థులపై విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. పాఠ్యాంశాలపై ప్రత్యేక క్విజ్ పోటీలను నిర్వహించి విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించాలని కోరారు పదవ తరగతి పరీక్షల్లో జిల్లాను రాష్ట్రస్థాయిలో ముందు నిలపాల్సిన బాధ్యత సబ్జెక్టు ఫోరాలపై ఉందని డీఈఓ అన్నారు .పాఠశాల సముదాయ సమావేశాలను ప్రత్యేక వనరులుగా ఉపయోగించు కోవాలని ఉపాధ్యాయులు రూపొందించిన ప్రత్యేక బోధనోపకరణలను కాంప్లెక్స్ మీటింగ్ లలో ప్రదర్శిస్తూ ఇతర ఉపాధ్యాయులకు కూడా ప్రేరణ కల్పించాల్సిన అవసరం ఉందని డీఈఓ అన్నారు కార్యక్రమంలో సీయంఓ బాలు యాదవ్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సబ్జెక్టు ఫోరాల ప్రతినిధులు పల్లెర్ల రామమోహనారావు, శరత్ చంద్ర, రాకేష్, ఫసియోద్దీన్, బషీర్ అహ్మద్, రతంగ్ పాణి రెడ్డి , శ్రీనివాస్ గౌడ్, చక్రవర్తి గౌడ్ తదితరుల పాల్గొన్నారు.

## నేడు ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించనున్న ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల హామీల అమలులో భాగంగా నేడు నవాబ్ పేట మండలం పరిధిలోని పోమాల నవాబ్ పేట మండల కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించనున్నట్లు మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య తెలిపారు. ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

# ఘనంగా పడమటి అంజన్న పాల ఉట్లు

### - భక్తులతో కిటకిటలాడిన రాంలీలా మైదానం



మక్తల్,రూరల్ మేజర్ న్యూస్: మక్తల్ పట్టణంలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారి పాల ఉట్ల వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ప్రధానమైన పాల ఉట్ల కార్యక్రమానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. భారీ ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణంలోని రాంలీలా మైదానం కిటకికలాడింది. జిల్లా నలుమూల నుండి సుదూర ప్రాంతాలనుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భారీ ఎత్తున తరలి వచ్చిన భక్తులను నియంత్రించడం పోలీసులకు ఇబ్బందిగా మారింది. పోలీసులు వివిధ ధార్మిక సంస్థల సభ్యులు నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. కోరిన కోరికలు తీర్చే స్వామిగా శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చి పాల ఉట్లను తిలకించారు ఈ కార్యక్రమంలో పడమటి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని రాంలీలా మైదానంలో ఏర్పాటుచేసిన 30 అడుగుల పాల ఉట్ల



స్తంభానికి నీరు చెల్లె సమయంలో పాల ఉట్లను స్వామివారి సేవకులు దాసరి వంశానికి చెందిన యువకులు పాలఉట్లు కొట్టారు దీంతో భక్తులు కేరింతలు కొడుతూ పెద్ద ఎత్తున గోవింద నామస్మరణ చేశారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. ఈ జాతర సందర్భంగా పోలీస్ శాఖ వారు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త భీమాచార్య, అర్చకులు ప్రాణేష్ చారి, అరవింద చారి, కరణం గోవింద్ రావు, కార్యనిర్వహణాధికారులు శ్యాంసుందరాచారి, సత్యనారాయణ, సిబ్బంది శ్రీనివాస్, మాజీ ఎంపిపి భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, కోళ్ల వెంకటేష్ , బిల్డర్ తాయప్ప, కావలి ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ గౌడ్ భాజపా నాయకులు కర్ని స్వామి, బాల్చేడ్ మల్లికార్జున్, బి.రాజశేఖర్ రెడ్డి, సిఐ రామ్ లాల్, ఎస్సై పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి ఘన స్వాగతం పలికిన దేవరకద్ర ఎమ్మెల్యే





**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి బుధవారం విచ్చేసిన వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కి ఘనస్వాగతం పలికిన దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు,వివిధ నియోజకవర్గ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలి

### - మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** నేటి నుండి అల్లంపూర్ మున్సిపాలిటీలో జరగబోయే ప్రజా పాలన నిర్వహణపై సంబంధిత ఆయా అవార్డుల అధికారులు అప్రమంతంగా ఉండాలని అల్లంపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం రోజు అల్లంపూర్ మున్సిపాలిటీలోని ప్రజా పాలన నిర్వహణపై ఆయా అవార్డుల అధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అల్లంపూర్ పట్టణంలోని ప్రజా పాలన కార్యక్రమాన్ని ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరణను ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తు స్వీకరించాలన్నారు. ప్రజా పాలన విధివిధానాల గురించి అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. ఒకటవ వార్డులోని ఆంజనేయులు వార్డు ఆఫీసర్ మొబైల్ నెంబర్ 99857 68010 అంబేద్కర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో జనవరి మూడవ తేదీన, దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది. రెండవ వార్డులోని యాదగిరి వార్డు ఆఫీసర్ మొబైల్ నెంబర్ 83281 71143 ఎస్సీ కమ్యూనిటీ హాల్ సంతోష్ నగర్ కాలనీలో జనవరి మూడవ తేదీన ,దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది. మూడవ వార్డులోని రామకృష్ణ వార్డ్ ఆఫీసర్ మొబైల్ నెంబర్ 91330 34654 న్యూ పోస్ట్ ఆఫీస్ కాలనీలోని జనవరి 2వ తేదీన రఖాస్తులను తీసుకోవడం జరుగుతుంది. జనవరి రెండవ తేదీన నాలుగోవ వార్డులోని ఎండి షేక్షావలి వార్డ్ ఆఫీసర్ మొబైల్ నెంబర్ 7 9 8 9 2 61384 ఆధ్వర్యంలో కట్టెల పేటలోని రచ్చబండ దగ్గర దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుంది. డిసెంబర్ 30వ తేదీన ఐదవ వార్డులోని నరసింహ వార్డ్ ఆఫీసర్ మొబైల్ నెంబర్ 95539 38440 ఆధ్వర్యంలో సంత మార్కెట్ కాలనీలో దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుంది. డిసెంబర్ 30వ తేదీన వార్డ్ ఆఫీసర్ రామచంద్రుడు మొబైల్ నెంబర్ 91332 21520, సుభాష్ చంద్రబోస్ కట్ట దగ్గర దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుంది. ఏడవ వార్డులోని డిసెంబర్ 29వ తేదీన, వార్డు ఆఫీసర్ రహిమతుల్లా మొబైల్ నెంబర్ 99665 60390 అక్బర్ పేట కాలనీలోని మట్టం దగ్గర దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుంది. ఎనిమిదవ వార్డులోని డిసెంబర్ 29వ తేదీన వార్డు ఆఫీసర్ నితీష్ కుమార్ మొబైల్ నెంబర్ 70133 93014 న్యూ ప్లాట్స్ లో ఉన్న మున్సిపల్ కార్యాలయంలో తీసుకోవడం జరుగుతుంది. తొమ్మిదవ వార్డులోని డిసెంబర్ 28వ తేదీ వార్డ్ ఆఫీసర్ రామకృష్ణ మొబైల్ నెంబర్ 9492761007 ఆధ్వర్యంలో హిమాపురంలోని గ్రామపంచాయతీ భవనంలో బీసీ కాలనీలోని న్యూ ఫ్లాట్స్ లో దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుంది. పదవ వార్డులోని, జనవరి 4వ తేదీ కృష్ణ వార్డ్ ఆఫీసర్ మొబైల్ నెంబర్ 93916 95751 ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లోని పాత మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. మున్సిపాలిటీలోని ఉన్న పది వార్డులలో ప్రజలు వారి వారి వార్డులలో దరఖాస్తులను తమ వార్డులకు కేటాయించిన అధికారులకు మాత్రమే సమర్పించాలని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది షరీఫ్ అహ్మద్, నారాయణ ,రామాంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు.